



# విజయభాను





విశాఖపట్నం, మంగళవారం 06-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 144 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### పెళ్లిళ్లపై 'సుప్రీం'
## సంచలన తీర్పు



న్యూఢిల్లీ: ఇద్దరు మేజర్లు వివాహం చేసుకోవాలని తీర్మానించుకుంటే అందులో కల్పించుకునే హక్కు ఎవరికీ లేదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. పరువు హత్యలపై నిషేధం విధించాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా ఈ మేరకు వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు గానీ, సమాజంగానీ, ఎవరైనా సరే.. ఇద్దరు వయోజనులు వివాహం చేసుకుంటే అందులో కల్పించుకునే హక్కు ఎవరికీ ఉండదు. వ్యక్తిగతంగా, సమూహంగానీ ఆ పెళ్లిపై జోక్యం చేసుకోజాలరు.. అని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఖాప్ పంచాయత్‌ల పేరిట చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్న వారిపైనా, పరువు హత్యలపైనా నిషేధం విధించాలంటూ శక్తి వాహిని అనే సంస్థ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మధ్యయుగం నాటి సంప్రదాయాలను కాపాడడం తమ బాధ్యత అన్నట్టు తరువాయి 2లో

# పార్లమెంటులో పోరాడండి

- పార్లమెంటు బయటా.. లోపలా ఆందోళనలు
- విభజనలో హామీలు, ప్రయోజనాలు నెరవేర్చాలి
- ప్రధాని దీనిపై స్పందించాలి
- టీడీపీ ఎంపీలు డిమాండ్
- ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం
- రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుల గలాటా





దిల్లీ: కేంద్రం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై సోమవారం పార్లమెంటు బయటా.. లోపలా ఆందోళనలు కొనసాగాయి. విభజన చట్టం ప్రకారం తమ రాష్ట్రానికి దక్కాల్సిన హామీలు, ప్రయోజనాలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు.

ప్లకార్డులు చేతబట్టి మాకు న్యాయం చేయండి.. ప్రధాని దీనిపై స్పందించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో తోట నరసింహం, టీజీ వెంకటేశ్, శివప్రసాద్, రామ్మోహన్‌నాయుడు, నిమ్మల కిష్టప్ప, గల్లా జయదేవ్ సహా తెదేపా ఎంపీలందరూ పాల్గొన్నారు. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌లో అరకొర నిధులతో అభివృద్ధి సాధ్యపడదని.. అందుచేత కేంద్రం విరివిగా నిధులిచ్చి ఆదుకోవాలని ఎంపీలు కోరారు.

విభజన హామీలు నెరవేర్చకపోతారా అని చూస్తుంటే.. నాలుగేళ్లుగా నిరాశే ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**పార్లమెంటులో పోరాడండి: ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం**

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై పార్లమెంటు బయటా లోపలా తెలిసేలా నిరసన చేపట్టాలని తెదేపా అధినేత చంద్రబాబు పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. దిల్లీలో ఉన్న ఎంపీలతో ఆయన అమరావతి నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్రానికి రావాల్సినవన్నీ సాధించుకునే విషయంలో రాజీలేదు. ఇస్తామన్నవి ఇవ్వడం లేదు, బడ్జెట్‌లోనూ పొందుపరచడం లేదు. నిధుల కేటాయింపు పూర్తిగా ఉండట్లేదు. ఇవన్నీ పార్లమెంటు, కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి అని ఎంపీలకు సూచించారు. అన్ని హామీలు నెరవేర్చేవరకు పోరాటాన్ని కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. మనకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తెలిసేలా చేయాలని సూచించారు.

**రాజ్యసభలో కాంగ్రెస్..**

విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ తరువాయి 2లో

### సీఎం చంద్రబాబుకు మంత్రి దేవినేని అభినందనలు



అమరావతి: పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు ప్రాధాన్య ప్రాజెక్టుల పనుల పురోగతిపై 50వ సారి సీఎం చంద్రబాబు సమీక్ష తరువాయి 2లో

### మూడున్నరేళ్ల ఎన్డీఏ పాలన
## చరిత్రలో నిలిచిపోతుంది

- స్వచ్ఛభారత్, సర్జికల్ స్ట్రైక్స్, ట్రిపుల్ తలాక్, ఒకే ర్యాంకు ఒకే పింఛను, పేదలకు ఆరోగ్య సంరక్షణ పథకం..
- ఇవన్నీ బిజెపీ చేపట్టిన ప్రగతి సాధనాలు
- రాజ్యసభలో బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా




దిల్లీ: భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా రాజ్యసభలో తొలిసారి ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించడంతో పాటు కాంగ్రెస్ వైఫల్యాలను విమర్శించారు. తాము అధికారంలోకి రాకముందు దేశ పరిస్థితి ఎలా ఉందో గుర్తుంచుకోవాలని, అప్పుడు విధాన వైఫల్యం చాలా ఎక్కువగా ఉండేదని పేర్కొన్నారు. గత మూడున్నరేళ్లలో ఆ పరిస్థితిని చాలా వరకు మార్చేశామని అన్నారు. ఈ మూడున్నరేళ్ల ఎన్డీఏ పాలనలో చరిత్రలో నిలిచిపోయే పనులు చేశామని చెప్పుకొచ్చారు. మహాత్మా గాంధీ, దీన్‌దయాళ్ కలల్ని సాకారం చేసే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జన్‌ధన్ యోజన తమ గొప్ప విజయమని, 31 కోట్ల బ్యాంకు ఖాతాలు తెరిపించామని అన్నారు. స్వచ్ఛభారత్, సర్జికల్ స్ట్రైక్స్, ట్రిపుల్ తలాక్, ఒకే ర్యాంకు ఒకే పింఛను, ఈ ఏడాది బడ్జెట్లో తరువాయి 2లో

### 'నయా ఇండియా'లో ఆడకూతుళ్లకు రక్షణ ఏదీ?

**'బేటీ బచావ్' నినాదానికే పరిమితం**

**కాంగ్రెస్ సభాపక్ష నేత గులాం నబీ ఆజాద్**



న్యూఢిల్లీ: ఉద్యోగాల కల్పన లేదు, నిరుద్యోగం పెరిగిపోయింది, పెరిగిపోతున్న ధరలపై నియంత్రణ లేదు, దేశంలో ఎక్కడ చూసినా అత్యాచారాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి, బేటీ బచావో అని గొప్పలు చెబుతున్నా ఆడకూతుళ్లకు రక్షణ లేకుండా పోయింది, ఇదేనా నయా భారత్? ఇలాంటి నయా భారత్ మేము కోరుకోవడం లేదు... అని రాజ్యసభలో కాంగ్రెస్ సభాపక్ష నేత గులాం నబీ ఆజాద్ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 55 ఏళ్ల కాంగ్రెస్ అనువంశిక పాలన, యూపీఏ స్కామ్‌లపై బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా రాజ్యసభలో తొలిసారి ప్రసంగిస్తూ విమర్శలు గుప్పించడంపై ఆజాద్ స్పందించారు. 1985 తర్వాత యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేరుమార్చి బీజేపీ అమలు చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వం 'గేమ్ చేంజర్' కాదని, 'నేమ్ ఛేంజర్'

### వైకాపా అధికారంలోకి రాగానే అందరికీ న్యాయం చేస్తా



వార్త 2లో..




## బాబు ప్రత్యక్షంగా పోరాడాల్సిందే..

- ఇప్పట్లో ఆయన తెగదెంపులు చేసుకోరు
- పార్లమెంట్ బయట పోరాటాలతో ప్రయోజనం లేదు
- మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్



రాజమండ్రి : కేంద్రంతో చంద్రబాబు నాయుడు ఇప్పట్లో తెగదెంపులు చేసుకోరని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. టీడీపీ బెదిరింపులతో ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సోమవారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పార్లమెంట్ వెల్‌లోకి వెళ్లి టీడీపీ ఎంపీలు పోరాటం చేస్తే ఏం ప్రయోజనం లేదన్నారు. ఆంధ్రాకు ఏమిచ్చినా కాంట్రాక్టర్ల కోసమే కానీ, ప్రజల కోసం కాదన్న అభిప్రాయంలో కేంద్రంలో ఉందని ఉండవల్లి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు కేంద్రంతో పోరాటానికి ఇంకా అవకాశం ఉందని, నేరుగా పోరాటం చేయాలని సూచించారు.

మరోవైపు కేంద్ర బడ్జెట్‌పై ఉండవల్లి అరుణ్ కుమార్ పెదవి విరిచారు. రైతులకు గిట్టుబాటు ధర శుద్ధ అబద్ధమని ఆయన అన్నారు. వైద్యానికి ఐదు లక్షల బీమా పథకంలో అర్థం పర్థం లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు గత నాలుగేళ్లుగా బడ్జెట్‌లో ఏం జరిగిందో ఇప్పుడూ అదే జరిగిందన్నారు. విభజన చట్టంలో భాగంగా విశాఖలో పెడతామన్న రిఫైనరీని ఇప్పుడు ముంబాయిలో పెడుతుంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు.

# భక్తిప్రపత్తులతో మంగళాంబికా కోటి కుంకుమార్చన

**సాగర లలితాంబికాలయ 6వ వార్షికోత్సవం**

**పాల్గొన్న మల్లాడి రామారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపతులు**



కాకినాడ : సాగర తీరాన వేంచేసియున్న శ్రీ మంగళాంబికా సమేత ఆది కుంభేశ్వర స్వామి ఆలయము నందు శ్రీ సాగర లలితాంబికా అమ్మవారి ఆలయ 6వ వార్షికోత్సవము సందర్భంగా కాకినాడ భారత యజ్ఞ పీఠము ఆధ్వర్యంలో మల్లాడి రామారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ దంపతులచే కోటి కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లాడి రాజేంద్ర మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల నుండి కాకినాడ ప్రజలను ఆ పరమేశ్వరుడు కాపాడతాడనే పవిత్ర ఆశయంతో శివభక్తుడు ప్రతిష్టించిన శ్రీ మంగళాంబికా సమేత ఆదికుంభేశ్వర స్వామి ఆలయమునందు కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని బులుసు ప్రభాకర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది ముత్తయిదువలచే కుంకుమార్చన గావింపజేసి వారి వెండి లక్ష్మీ రూపులు ఇవ్వడం జరిగినది.

అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, కార్పొరేటర్లు కామాడి సీత, మీసాల దుర్గారావు, లారీ ఓనర్స్ మాజీ ప్రెసిడెంట్ బాబ్జి, బిజెపి నాయకుడు చిట్నీడి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, తాతారావు, కృష్ణమూర్తి, నటరాజన్, లలితాదేవమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 16 నుంచి మీసాల వెంకన్న ఉత్సవాలు

యానాం : స్థానిక శ్రీ భూసమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమా శంకర్ తెలిపారు. దేవస్థాన కమిటీ కార్యాలయంలో శ్రీ వారి కల్యాణ ఉత్సవ ఆహ్వాన పత్రాలు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుండి మార్చి 11 వరకు శ్రీ భూసమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు జరపాలనే అంశంపై ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు ఏఏ ఏర్పాటు చేయాలి? వాహనోత్సవాలు ఎలా నిర్వహించాలనే విషయాలపై చర్చ జరిగింది. సమావేశంలో ఆలయ అర్చకులతో పాటు బెజవాడ నిరంజనరావు, పైడికొండ రాజబాబు, మట్టపర్తి సుబ్బారావు, కె. దుర్గారావు, రామలక్ష్మణుడు, శింగంశెట్టి కామరాజు, నల్లం బాబు, పడాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట

తాళ్లరేవు : విద్యతోనే సాంఘిక దురాచారాలను అరికట్టవచ్చునని రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ అధ్యక్షుడు కాశి బాలయ్య తెలిపారు. తాళ్లరేవు బాబా జీవన్ నగర్‌లో సాంఘిక దురాచారాలు, విద్య, పచ్చదనం, పరిశుభ్రతపై జరిగిన అవగాహన సదస్సుకు సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వ్యక్తీ ఉన్నత చదువులు చదవడానికి ప్రభుత్వం లక్షలు వెచ్చిస్తోందన్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగా ఉన్నతంగా ఎదిగిన వ్యక్తులు సమాజానికి కొంత సేవలు చేయాలన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల వచ్చే అనర్ధాలను ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా ఐక్యతతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మందాల వీరభద్రరరావు, కాశి రవీంద్ర, తెలుగు నాయకులు వాకపల్లి చిరంజీవి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుమత్స శ్రీనివాసరాజు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు పి. సతీష్, సీపీఎం మండల కార్యదర్శి టేకుముడి ఈశ్వరరావు, కోరంగి ఎఎస్ఐ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే తగ్గించ వచ్చు: డాక్టర్ డి.రామాచంద్రరావు

అమలాపురం: ప్రాథమిక స్థాయిలో లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యున్ని కలిస్తే క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా తగ్గించుకోవాడం సాధ్యమే అని ప్రముఖ వైద్యులు డాక్టర్ డి.రామచంద్రరావు అన్నారు. అమలాపురం వాకర్సు హెల్త్ క్లబ్ ఆద్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా 'క్యాన్సర్ అవగాహన' అనే అంశంపై స్థానిక యునైటెడ్ నర్శింగ్ హెూమ్‌లో ఆరోగ్య సదస్సు జరిగింది.

డాక్టర్ డి.రామచంద్రరావు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. క్యాన్సిర్ బారినపడినప్పుడు శరీరంలోని వ్యాధినిరోదక శక్తి చాలావేగంగా తగ్గిపోతుందని, ఫలితంగా ఏచిన్న గాయమైనా తీవ్రంగా రక్త స్రావం అవుతుందన్నారు. ఏమాత్రం పనిచేయకుండానే తీవ్రమైన అలసట, కడుపంతా బరువుగా అనిపించడం, తరచుగా జ్వరంరావడం, ముక్కు, చిడుళ్లనుంచి రక్తం రావడం, మెడ, చంకల్లోను వాపురావడం, ఎక్కువగా తరచు తలనోప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యున్ని కలవాలని ఆయన సలహాయిచ్చారు. అల్ట్రాసౌండ్ స్కేన్, ఎం.ఆర్.ఐ.స్కాన్, బయాప్సి వంటి పరిక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ సాధ్యమన్నారు. సభకు క్లబ్ అధ్యక్షులు జంగా బాబురావు, అధ్యక్షత వహించారు .ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదిన ఎస్.కె.బి.ఆర్. కళాశాల బి.యిడి బ్లాక్ హాలులో ఉదయం 6గం.. క్లబ్ సాధరణ సమావేశం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో దాసరి సత్యనారాయణ, కడలి తాతారావు, తేతల సత్యనారాయణరెడ్డి , కముజు సత్యనారాయణ, సఫ్ఫా నాగేశ్వరరావు, కొప్పిశెట్టి దురంధరరావు, యర్రమల్లి సత్యనారాయణ ముర్తి, గోటేటి గంగాధరం, రంకిరెడ్డి కాశీ, రావూరి శివాజీ, నల్లా నరసింహమూర్తి పాల్గోన్నారు.

## జిల్లా టిఎన్‌టియుసి ప్రచార కార్యదర్శిగా ఆవుపాటి

అమలాపురం : తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక విభాగం తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టిఎన్‌టియుసి) తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రచార కార్యదర్శిగా అమలాపురం పట్టణానికి చెందిన ఆవుపాటి వేణుగోపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు నక్కా చిట్టిబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వివరాలను వేణుగోపాల్ సోమవారం నాడు మీడియాకు తెలిపారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సిఫారసు మేరకు తనకు జిల్లా టిఎన్‌టియుసిలో పదవి ఇచ్చినట్లు వేణుగోపాల్ తెలిపారు.

ప్రస్తుతం వేణుగోపాల్ కోనసీమ నందమూరి అభిమాన సంఘాల సమాఖ్య అధ్యక్షునిగా, విశ్వబ్రాహ్మణ సంఘం అమలాపురం శాఖ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఆనందరావు, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు చిట్టిబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్మిక వర్గాలు, బిసి సామాజిక వర్గ ప్రతినిధులను తెదేపా వైపు ఆకర్షించి పార్టీ బలోపేతానికి పని చేస్తానని వేణుగోపాల్ అన్నారు.

వేణుగోపాల్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, అమలాపురం పట్టణ తెదేపా అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్‌చంద్రబోస్, కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, ఆత్మ చైర్మన్ లింగోలు పెద్దకాపు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు చెరుకూరి సాయిరామ్, జిల్లా తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి బి.ఎస్. రాధమ్మ, జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి, కోనసీమ నందమూరి అభిమాన సంఘాల ప్రధాన కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి శ్రీనివాసరాజు (వాసురాజు), అమలాపురం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుపోజు శ్రీనివాస్, కోశాధికారి ఓడూరి సాయికిరణ్, ఉపాధ్యక్షులు పట్నాల వెంకట రమణ మల్లిఖార్జునరావు, చేబ్రోలు గంగ నాగేశ్వరరావు, అమలాపురం రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మల్లుల పోలయ్య, కార్యదర్శి ఈతకోట నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

యానాం : నియోజకవర్గంలో ఆటో డ్రైవర్లకు పోలీసు శాఖ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిడ్ల సత్యనారాయణ తన కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు కమ్యూనిటీ లైజెనింగ్ నిర్వహించారు. రవాణా శాఖ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటో డ్రైవర్ రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

రవాణా శాఖ సూచించిన పలు చట్టాలను వివరించారు. సమాజంలో అసాంఘిక శక్తులను అడ్డుకోవడంతో పాటు ప్రజలు పోలీసులతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ బడుగు కనకారావు, ఆటో డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభకు తరలిరండి

అమలాపురం: నేడు జరగబోవు తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి వైశ్యులందరూ తరలి రావాలని అమలాపురం మండల వైశ్యసంఘం పిలుపునిచ్చింది. మంగళవారం మధ్యహ్నం మండపేట మురళీధర్ రైస్‌మిల్లు ప్రాంగణంలో జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంద్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, విశిష్ఠ అతిధులు గా రాష్ట్ర అటవీ శాఖ మంత్రి సిద్దా రాఘవరావు, ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మహాసభ జిల్లా వైశ్య సంఘ పెద్దలు పాల్గొని నూతన అధ్యక్షులు కంచర్ల మాణిఖ్యాల రావు, కార్యదర్శి కంచర్ల బాబి, కోశాధికారి కె చిన భద్రరావు, మరియూ కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగే కార్యక్రమానికి ఆర్య వైశ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అమలాపురం మండల ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు కూరపాటి మావుళ్ళయ్య, కార్యదర్శి తలవర్తి సీతారామస్వామి, కోశాధికారి కడించర్ల సుబ్బారావు,కార్యవర్గ సభ్యుడు వరదా సూరిబాబు ఓ ప్రకటనలో తెలిపారు.

## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలి

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలో ఎస్బి గారి బిల్డింగ్ ప్రక్కన డ్రైనేజ్ పై తాపీమేస్త్రి సంఘం పర్మిషన్ లేకుండా డ్రైనేజ్ పై అక్రమంగా కట్టడం నిర్మాణం చేస్తున్నారు. అయితే ఈ అక్రమ కట్టడంపై గతంలో జిల్లా కలెక్టర్ వార్కి గ్రామ పంచాయతీకి, వార్డు సభ్యులకు,గ్రామ పెద్దలకు అనేక మార్లు ఫిర్యాదు చేయడమైనది.అయితే కలెక్టర్ డిపివో వారికి దగ్గరుండి ఈ అక్రమ కట్టడం తొలగించమని ఆదేసించినారు.అయినా ఈ అక్రమ కట్టడం నిలుపుదల చేయకపోవడంతో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని మంగళవారం జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసినట్లు గ్రామానికి చెందిన ఇండుగబల్లి.నూకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ నిర్మాణం వలన భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని అంతేకాకుండా ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఈ అక్రమ నిర్మాణంపై పంచాయతీ వార్డు సభ్యులు వ్యతిరేకిస్తున్నా అధికారులు లంచాలకు అలవాటుపడి దీనిపై ఏవిధమైన చర్య తీసుకోవడం లేదని అవసరమైతే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరారు.

## నేడు దేవాదాయమంత్రి చే ఉచిత దంత వైద్యశాల ప్రారంభోత్సవం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధి నందు భక్తులు మరియు గ్రామ ప్రజల సౌకర్యార్ధ దేవస్థానం వారిచే నిర్వహించబడు దేవస్థానం ఉచిత ఆసుపత్రి నందు రాజానగరం జి యస్ యల్ దంతవైద్యశాల వారిచే నిర్వహించబడు ఉచిత దంతవైద్యశాలను దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ పైడికొండల.మాణిక్యాలరావు గారిచే ప్రారంభోత్సవం జరుగును. కావున భక్తులు,గ్రామస్థులు అందరూ ఈ సేవలను సద్వినియోగము చేసుకోవలెనని ఆలయ ఇవో ఎమ్.జితేంద్ర తెలియజేసారు.

మొదటి పేజీ తరువాయి

## పార్లమెంటులో పోరాడండి

చేస్తూ కాంగ్రెస్ సభ్యులు రాజ్యసభలో ఆందోళన చేపట్టారు. కేవీపీ రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీలు వెల్‌లోకి వెళ్లి నినాదాలు చేశారు. సభ కార్యకలాపాలకు అడ్డుతగలొద్దని, సభ నిర్వహణకు సహకరించాలని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు కాంగ్రెస్ సభ్యులను కోరినా ఫలితం లేకపోయింది. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయడంతో కేంద్రం విఫలమైందని సభ్యులు ఆరోపించారు. గందరగోళం నెలకొనడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు ప్రకటించారు.

## పెళ్లిళ్లపై 'సుప్రీం' సంచలన తీర్పు

భావిస్తున్న ఖాప్ పంచాయత్‌లు.. కుటుంబం ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకునే జంటలను విచారించి శిక్షిస్తున్నాయని తన పిటిషన్‌లో పేర్కొంది. ఉత్తర భారత దేశంలో ప్రత్యేకించి హర్యానాలో ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయని శక్తి వాహిని నివేదించింది. అయితే అలాంటి పరువు హత్యలకు తాము వ్యతిరేకమని ఖాప్ పంచాయత్‌ల తరపున వాదిస్తున్న లాయర్ కోర్టుకు తెలిపారు. అయితే ఖాప్ పంచాయత్‌లతో తమకు సంబంధం లేదనీ.. పెళ్లిచేసుకున్న జంటల హక్కులపైనే అడుగుతున్నామని సుప్రీం స్పష్టం చేసింది.

## 'నయా ఇండియా'లో ఆడకూతుళ్లకు రక్షణ ఏదీ?

అని ఎద్దేవా చేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఏం సాధించిందని నిలదీశారు. ఉద్యోగాల కల్పన లేదనీ, కూరగాయల ధరలు చుక్కలను అంటుతున్నాయని, గ్యాస్ ధరలు రోజురోజుకూ భారంగా మారుతున్నాయని, సామాన్య ప్రజానీకం బాధలకు అంతులేకుండా పోతోందని అన్నారు. ఎన్డీఏ హయాంలో ఇంధనం ధరలు ఎందుకు పెరిగాయని నిలదీశారు. ధరలపై ప్రభుత్వానికి ఏమాత్రం నియంత్రణ లేదని తప్పుపట్టారు. 'స్వచ్ఛభారత్' ఓ కంటితుడుపు చర్య అని అన్నారు. స్వచ్ఛ భారత్ పబ్లిసిటీకి రూ.500 కోట్లు ఖర్చు చేశారని, 50 శాతం టాయ్‌లెట్లు కూడా పూర్తికాలేదని, కొత్త టాయ్‌లెట్లలో కనీసం నీళ్లు కూడా రావడం లేదని అన్నారు.

***ఇదేనా నయాభారత్?***

'బేటీ బచావ్' అనేది నినాదానికే పరిమితమైందని ఆజాద్ తప్పుపట్టారు. దేశంలో ఎక్కడ చూసినా ఆడపిల్లలపై అత్యాచారాలు నిత్యకృత్యమై పోయాయని, రెండేళ్లు, మూడేళ్లు, నాలుగేళ్ల పిల్లలకు కూడా విడిచిపెట్టడం లేదని అన్నారు. మధ్యప్రదేశ్, యూపీ ఇలా అత్యాచారాలు అప్రతిహతంగా జరిగిపోతూనే ఉన్నాయన్నారు. ఇదేనా నయాభారత్ అంటే? అని నిలదీశారు. ఇలాంటి నయాభారత్ మనకు అవసరం లేదని ఆజాద్ కుండబద్ధలుకొట్టారు.

## సీఎం చంద్రబాబుకు మంత్రి దేవినేని అభినందనలు

నిర్వహించారని నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమ అన్నారు. ఇక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ... నవ్యాంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు మంత్రి దేవినేని అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో జలవనరుల సంరక్షణ, సమర్ధ నీటి నిర్వహణకు ముఖ్యమంత్రి అహోరాత్రులు పనిచేస్తున్నారన్నారు. పోలవరం సహా 28 ప్రాధాన్య ప్రాజెక్టులు పూర్తి చేసి ఏపీని కరువు రహిత రాష్ట్రం చేయాలనేది సీఎం సంకల్పమని మంత్రి దేవినేని పేర్కొన్నారు.

## మూడున్నరేళ్ల ఎన్డీఏ పాలన చరిత్రలో నిలిచిపోతుంది

పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య సంరక్షణ పథకం తదితర అంశాల గురించి ప్రస్తావించారు. మోదీని మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రితో పోల్చారు. నాడు పాక్‌తో యుద్ధ సమయంలో ఆయన దేశ ప్రజలను ఒక్క రోజు ఉపవాసం చేయమని అడిగారు. తర్వాత ఇప్పుడు మోదీ సంపన్నులను స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడీ వదులుకోవాలని కోరారు. 1.3కోట్ల మంది గ్యాస్ సబ్సిడీ వదులుకున్నారు. దీంతో పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్ల కోసం ఉజ్వల యోజన ప్రారంభించామని అమిత్‌షా వెల్లడించారు. పేద ప్రజలు పకోడా అమ్ముకోవాలా? అని కాంగ్రెస్ నేత చిదంబరం చేసిన వ్యాఖ్యలపై అమిత్‌షా స్పందించారు. ఏమీ చెయ్యకుండా ఖాళీగా ఉండే బదులుగా కష్టపడి పనిచేసి పకోడా అమ్ముకోవడం మంచిదేనని అమిత్‌షా వెల్లడించారు. ఇప్పుడు పకోడా అమ్మినప్పటికీ, అతడి తర్వాత తరంలోనివారు పెద్ద వ్యాపారవేత్తలు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎందుకంటే ఇక్కడ చాయ్‌వాలా ప్రధాన మంత్రి అయ్యారని అన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ నిరుద్యోగుల విషయం గురించి మాట్లాడుతూ పకోడా అమ్ముకోవడం కూడా ఉద్యోగమేనని వ్యాఖ్యానించడంతో ఈ పకోడా వివాదం ముదిరిన సంగతి తెలిసిందే.

### వైకాపా అధికారంలోకి రాగానే

# అందరికీ న్యాయం చేస్తా

- **రాజన్న తనయుడికి బైక్ గిఫ్ట్**
- **నవరత్నాలతో జీవితాలకు ఓ భరోసా**

నెల్లూరు : రాజన్న తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఓ అభిమాని వినూత్నమైన కానుక అందచేశాడు. నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలో ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న ఆయనకు సోమవారం దేవురపాలేనికి చెందిన కార్పొరేటర్ శివ ప్రత్యేకంగా చెక్క (ఉడ్)తో చేసిన బైక్‌ను కానుక ఇచ్చి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ...ఆ బైక్ ఎక్కి కొద్దిసేపు కూర్చొన్నారు. వైఎస్ జగన్ పాదయాత్రలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్టీ నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డితో పాటు పలువురు పార్టీ నేతలు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక పాదయాత్రలో భాగంగా వైఎస్ జగన్ కొవూరు నియోజకవర్గంలో రైతులతో మమేకం అయ్యారు. నవరత్నాలతో జీవితాలకు ఓ భరోసా వచ్చిందని ఈ సందర్భంగా రైతులు, మహిళలు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో రైతులంతా సస్యశ్యామలంగా ఉండేవారని, ఆయన మాదిరిగానే వైఎస్ జగన్ కూడా రైతులకు మేలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. చంద్రబాబును నమ్మి మోసపోయామని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో రుణాలు మాఫీ చేస్తామని మాట ఇచ్చి దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వాక్రా రుణాలు కూడా మాఫీ కాలేదన్నారు. అందుకే వైఎస్ జగన్ సీఎం కావాలని అందరం కోరకుంటున్నామని రైతులు, మహిళలు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో నెలకు రూ.20 కరెంటు బిల్లు కట్టేవారమని, ఇవాళ నెలకు రూ.300 బిల్లు కట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రతి విత్తనంలో, మందులో కల్తీ చేసి రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ రావాలని మహిళలు నినదించారు.

మరోవైపు వైఎస్ జగన్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సులు కలిసి, తమ గోడు వెళ్లబోసుకున్నారు.

పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొన్నామని వైఎస్ జగన్ వద్ద వాపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందరికి న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

## గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆర్థిక మంత్రి మనమల, ఎమ్మెల్యే వరుపుల

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం,షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్ భవనం,వీఆర్వో కార్యాలయం, గ్రంధాలయం, తదితర అభివృద్ధి పనులను స్థానిక ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల. సుబ్బారావు, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి యనమల. రామకృష్ణుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ రెడ్డి.సుబ్రహ్మణ్యం గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాని,మడల ప్రెసిడెంట్ బద్ది.రామారావు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్తిబాబు,టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, న్యాయవాది రాజాల.

చిట్టిబాబు, ఏఎమ్సీ వైస్ చైర్మన్ మడ్డు.వీరబాబు,తుని మార్కెట్ యార్డు చైర్మెన్ యనమల. కృష్ణుడు, డిసిసిబి చైర్మెన్ వరుపుల.రాజా,దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు యడ్ల.బేతాళుడు,యనమల. రాజేష్, పర్వత. రాజబాబు, జిల్లా పరిషత్ చైర్మెన్ జ్యోతుల.నవీన్ కుమార్, పర్వత.సురేష్, ఏఎమ్సీ చైర్మెన్ కొమ్ముల. కన్నబాబు, మరియు ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం కార్యకర్తలు, అన్నవరం గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం వెలపేట రామాలయం వద్ద కమ్యూనిటీ హాలుకు మంత్రి యనమల,ఎమ్మెల్యే వరుపుల తదితరులు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి యనమల మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పధంలో నడవాలంటే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే జరుగుతుందని ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిని ఎవరూ ఆపలేరని ఈ సందర్భంగా కొనియాడారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# సింగిల్‌విండో విధానంలో అనుమతివ్వాలి

## ఆప్నా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీహరిరావు




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరిరావు

విజయనగరం : రాష్ట్రంలో ప్రైవేటు ఆసుపత్రుల ఏర్పాటుకు సింగిల్ విండో విధానంలో ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ (ఆప్నా) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీహరిరావు కోరారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆదివారం సాయంత్రం స్థానిక ఐఎంఎ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో కష్టించి, వైద్యవిద్యను అభ్యసించి, సేవాదృక్పథంతో స్వయంఉపాధి లక్ష్యంతో ఆసుపత్రులను నిర్మించుకునే వైద్యులకు అనుమతి పేరిట ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అందుకోసం అనేక ప్రభుత్వశాఖలను సంప్రదిం చాల్సి వస్తోందని అన్నారు. ముఖ్యంగా ఫైర్‌ప్రొటక్షన్ తదితర విషయాల్లో ఇబ్బందులు ఏర్పడు తున్నాయని తెలిపారు. వీటన్నింటినీ సింగిల్ విండో విధానంలో అనుమతించేందుకు ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకుంటే సత్ఫలితం ఉంటుందన్నారు. వైద్యులు కూడా సేవాదృక్పథంతో వైద్యసేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవలు (ఆరోగ్యశ్రీ) కూడా చిన్న ఆసుపత్రులకు అనుసంధానించాలన్నారు. చిన్నఆసుపత్రుల సేవలను ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆప్నా జిల్లాశాఖ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆప్నా జిల్లా శాఖ అధ్యక్షులుగా జె.సి. నాయుడు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆప్నా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, జిల్లా నాయకులు డాక్టర్ మృత్యుంజయరావు, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారానికి 155 ఫిర్యాదుల స్వీకరణ

## 'మీకోసం'లో అధికారులకు సూచించిన జేసీ -2



గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ 2 నాగేశ్వరరావు

విజయనగరం : మీ కోసంలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు సత్వరచర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ - 2 కె. నాగేశ్వరరావు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశమందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.ఎస్. రాజకుమార్‌తో కలిసి 155 ఫిర్యాదులను స్వీకరించారు. వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, కళాకారుల గుర్తింపుకార్డుల జారీ, ఉపాధిహామీ బిల్లులు, సోలార్ పంపుసెట్లు మంజూరు వంటి సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. గంట్యాడ మండలం బురదపాడు గ్రామానికి చెందిన రైతులు రెడ్డి కృష్ణ, నిజ్జోగి కృష్ణమూర్తి రైతు రుణమాఫి మంజూరు చేయాలని వినతిని ఇచ్చారు. జిల్లాలో ఉన్న కళాకారులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని సప్తపది సంగీత నృత్య నటన సేవాపీఠం అధ్య క్షులు ఎస్.శ్యామ్‌కుమార్ తది తరులు కోరారు. పెదపెంకి పంచాయతీ బైరిపురం సీనియర్ మేట్ రొంగలి చంద్రశేఖర్‌కు జీతాలు విడుదల చేయాలని దరఖాస్తు సమర్పించారు. పూసపాటిరేగ మండలం కుమిలి పంచాయతీ బొర్రవానిపాలెం గ్రామకంఠంకు చెందిన రెండు ఎకరాల భూమిని కొంతమంది దురాక్రమణ చేసి నిర్మాణాలు చేపడుతున్నారని బంకపల్లి బోగమ్మ, బి.సూరీడు, బూసర దుర్గారావు తదితరులు ఫిర్యాదు చేశారు. విజయనగరం పట్టణంలోని బొండవీధికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు వేముల సురేష్‌బాబు, తాళాబత్తుల శ్రీనివాసరావు తదితరులు స్వర్ణకారులకు పట్టణం స్వర్ణకార కాంప్లెక్స్ నిర్మించి షాపులు కేటాయించాలని కోరారు. తొలుత నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ఆరు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ టి. వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు కె. సునీల్‌రాజ్‌కుమార్, డిపిఎం పద్మావతి, ఐసిడిఎస్ పీడీ ఎ.యి. రాబర్ట్స్, వ్యవసాయశాఖ జెడి లీలావతి, ఉద్యానవనశాఖ డిడి లక్ష్మీనారాయణ, ముఖ్య ప్రణాళికాధికారి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6 నుండి 8 వరకు

# యువత విజ్ఞాన పర్యటన

## జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి




బస్సును ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి

విజయనగరం: విజ్ఞాన పర్యటనను యువత సద్వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతీరాణి కోరారు. సోమవారం సెట్విజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రాం కింద అనంతపురం, కడప జిల్లాల పర్యటనకు జిల్లాపరిషత్ కార్యాలయం నుంచి ఆర్టీసి బస్సులో యువకులు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని జెండావూపి శోభ ప్రారంభించారు. అంతకుముందు జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పర్యటన ఈ నెల 6 నుండి 8వరకు ఉంటుందన్నారు. ఈ రెండు జిల్లాల్లో ప్రజల యొక్క జీవనవిధానం, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం విజ్ఞాన పర్యటనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అచ్చట వ్యవసాయ పద్ధతులు, పరిశ్రమల అభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలన్నారు. అక్కడ యువతతో ఆలోచనలు పంచుకోవాలని, ప్రభుత్వపథకాల అమలు తీరు తెలుసుకోవాలని సూచించారు. పర్యాటక స్థలాలను సందర్శించాలని కోరారు. ఈ పర్యటనలో నేర్చుకున్న నూతన కార్యక్రమాలను జిల్లాలో అమలుచేయాలని కోరారు. పర్యటనలో యువత క్రమశిక్షణతో ఉండాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, బస్సుల వేగం పరిమితి మించకుండా నడపాలని సూచించారు. సంయుక్త కలెక్టర్ -2 నాగేశ్వరరావు మాట్లాడుతూ యువజన సర్వీసులశాఖ ప్రత్యేక కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఇదే సందర్భంలో అనంతపురం, కడప జిల్లాల యువత విజయనగరం జిల్లాలో పర్యటిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సెట్విజ్ సిఇఓ ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన నల్లమారమ్మ సారె ఊరేగింపు



అనకాపల్లి : మండలంలో బిఆర్టీ కోలనీలో నలమారమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సారె ఊరేగింపు అందరికీ కనువిందు చేసింది. జిలాబీలు, లడ్డూలు, బూరేలు, మైసురుపాకంలు, జాగ్రీలు, వంటి రకరకాల పిండి వంటలు నెత్తిన పెట్టుకుని సుమారు 1000 మంది మహిళలు బిఆర్టీ కోలనీలో ఊరేగింపు నిర్వహించారు. ముందుగా ప్రతీ ఒక్కరూ తమ పిండిమంటలు తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామ పురవీధులను ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపును ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మళ్ల శ్రీనివాసరావు, ఉత్సవ కమిటి అధ్యక్షులు సరిసా భాస్కర్, ఎంపిటీసీ సాయిలక్ష్మి, ప్రారంభించారు. ఆలయం నుండి ప్రారంభమైన సారె ఊరేగింపు తిలకించేందుకు పురవీధుల్లో ప్రజలు తండోపతండాలుగా వేచి చూసారు. సుమారు 2 గంటల పాటు ఈ ప్రదర్శన సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే రామాపురం కోలనీలో నల్లమారమ్మ జాతరలో భాగంగా సోమవారం ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది మహిళలచే సారె ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అందరిని కనువిందు చేసింది.

# రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు

విజయనగరం:స్థానిక విజయ భావన సాహిత్య సంస్థ 33వ వార్షికోత్సవం మార్చి 18 వతేదీన జరుగతాయని ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల నిర్వహిస్తున్నామని సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ.గోపాలరావు తెలిపారు. "అన్నమయ్య కీర్తనల్లో సామాజిక స్పృహ"అనే అంశంపై జరిగే ఈ పోటీల్లో విజేతలకు ఆచారచ భావన్ స్మారక అవార్డుతో పాటు పురస్కార ంగా 2000 రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం ప్రదానం చేస్తామని తెలిపారు. వ్యాసం ఈ నెల 20వ తేదీలోగా డాక్టర్ ఏ.గోపాలరావు, ప్రధాన కార్యదర్శి,విజయ భావన 25-5-15 సుబ్రహ్మణ్యం పేట విజయనగరం 535002 చిరునామాకు పంపించాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 94404 35262 నెంబరును సంప్రదించమని తెలిపారు.

## ఫిర్యాదులు పరిష్కరించేందుకు

# తక్షణ చర్యలు : ఎస్పీ పాలరాజు



పోలీసు గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పి పాలరాజు

విజయనగరం: జిల్లాపోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (వ్యధ) కార క్రమంలో జిల్లా ఎస్పి జి. పాలరాజు నేరుగా పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 20 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశములను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, చర్యలు చేపట్టేందుకు సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. విజయనగరానికి చెందిన యశోద తన సోదరి, బావగార్లకు రూ. 8లక్షలు 2013లో అప్పుగా ఇచ్చినట్లు, ఆ తరువాత తన భర్త చనిపోవడంతో వారు తిరిగి డబ్బులు చెల్లించేందుకు నిరాకరించినట్లు తెలుపుతూ తనకు న్యాయం చేయాల్సిందిగా కోరింది. ఈ విషయంపై స్పందించి ఎస్పి రెండో పట్టణ సిఐను విచారించి, బాధితురాలను న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఎస్‌కోటకు చెందిన వెంకటరమణ పాతకక్షలు కారణంగా శివ అనే వ్యక్తి దౌర్జన్యం చేసి, మోటారుసైకిలును బలవంతంగా తీసుకొని వెళ్లిపోయినట్లు ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విజయనగరం రెండో పట్టణ ఎస్ఐకు విచారించి, బాధితుడుకు న్యాయం చేయాల్సిందిగా ఆదేశించారు. జియ్యమ్మవలస మండలానికి చెందిన ఒకామెను భర్త ఆరు సంవత్సరాల క్రితం తన కన్నవారింటిలో విడిచిపెట్టి వెళ్లిపోయినట్లు, ఇటీవల తన భర్త చనిపోయినట్లు, తనకు చట్టప్రకారం రావాల్సిన సౌకర్యాలు రాకుండా భర్త బంధువులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై మహిళా పోలీసుస్టేషన్ డిఎస్పీని ఇరువర్గాలను ఫ్యామిలీ వెల్ఫేర్‌కమిటీ ముందు హాజరు పర్చాల్సిందిగా ఆదేశించారు.

## ఈనెల 15వతేదీ వరకు

# ఇగ్నోలో ప్రవేశాలకు గడువు పెంపు

విశాఖపట్నం: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం అందిస్తున్న పలు పీజీ, పీజీ డిప్లొమా, డిగ్రీ కోర్సుల ప్రవేవాలకు సంబంధించి గడువును మరోసారి పొడి గించినట్లు ఇగ్నో ప్రాంతీయ కార్యాలయం సంచాలకుడు డాక్టర్ ఎస్.రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వెల్లడించిన తేదీ ప్రకారం జనవరి 31తో ప్రవేశాల దరఖాస్తు గడువు ముగియగా మరో మారు విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ ప్రవేశాల గడువును ఈనెల 15వతేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

యలమంచిలి రూరల్ :బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social Group IV & Group VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

## మహాప్రభో బొగ్గు లారీలు సమస్యను పరిష్కరించండి

పరవాడ: హిందుజాపవర్ ప్లాంట్ కు బొగ్గును రవాణా చేసే వాహనాలుదూళి, కాలుష్యం నుంచిప్రజలనుకాపాడాలని కోరుతూఅఖిలపక్షనేతలుసోమవారములంకెలపాలెంజంక్షన్ లోనిరశన ప్రదర్శన చేపట్టారు. అనంతరము సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణమాట్లడుతూ గతకొన్నిసంవత్సరాలుగాఈబొగ్గులారీలరాకపోకలవల్లలంకెలపాలెం, పరవాడ, ఉటగెడ్డ తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందలుకు గురిఅవుతున్నారనిఅన్నారు.ఈబొగ్గులారీలరావాణావెంటనేనిషేదించాలాని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.మాణిక్యం, వైసిపినాయకులు నూకేశ్వరావు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన పత్రాలను జతచేయాలి


## అవసరమైన పత్రాలను జతచేయాలి



నర్సీపట్నం : మీకోసం కార్యక్రమంలో అందజేసే అర్జీలకు దానికి సంబంధించిన పత్రాల నకళ్లను తప్పనిసరిగా జతచేయాలని ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి ప్రకాశరావు తెలిపారు. సోమవారం ఆయన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. పీనారిపాలెంకు చెందిన గోవిందుల పూడి సత్యనారాయణ తనకు వ అద్దాప్య లేదా వికలాంగ పింఛను మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జన్మభూమి లో దరఖాస్తు చేసుకున్నానని నాకు పింఛన్ మంజూరు కాలేదని తెలియజేసారు. దీనిపై స్పందించిన ఏవో మునిసిపల్ కమిషనరు దరఖాస్తును పంపిస్తామని చెప్పారు. గొలుగొండ మండలం జోగంపేట గ్రామానికి చెందిన చతెర్లపల్లి కొండబాబు తన అన్న వద్ద కొనుగోలు చేశానని కానీ దానిని కాదని భూమిని ఆక్రమించ చూస్తున్నాడని, అతని వల్ల తనకు ప్రాణం కూడా ఉందని దరఖాస్తు చేసుకున్నాడు. ఇంకా పలువురు ఆస్తి వివాదాలు, భూ వివాదాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నారు

# సిట్ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలి

## -తహశీల్ధార్ కార్యాలయం వద్ద సిపిఎం అందోళన




దేవరాపల్లి : సిట్ నివేదికను వెంటనే బహిర్గతం చేసి ,భూ కుంభకోణాలపై దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిషించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండు చేసింది .ఈ మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం అధ్వర్యంలో అందోళన చేపట్టారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి .వెంకన్న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాలు భూ కుంభకోణాలు జరిగాయని ,దీనిపై ప్రజా సంఘాల పెద్ద ఎత్తున అందోళన చేస్తే సిట్ వేయడం జరిగిందన్నారు .ఈ కమిటి సుమారు 7 నెలలు పాటు దర్యాప్తు చేసి వివరాలు సేకరించిందన్నారు .ఈ నివేదికను సిట్ అధినేతకు 10 రోజుల క్రితం అప్పగించిన నేటికి ఎవరు డోసులన్నది తెల్సకపోవడం శోచనీయమన్నారు .అనంతరం తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో రాజు ,అప్పారావు ,సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్‌ను అందరూ జయప్రదం చేయాలి

## సిపిఐ పట్టణ కార్యదర్శి పెదబుజ్జి

నర్సీపట్నం : ఆంధ్ర రాష్ట్రానికి బడ్జెట్‌లో మొండి చేయి చూపించిన కేంద్ర ప్రభుత్వ చర్యకు నిరసనగా ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఏ మాత్రం నిదులు కేటాయించలేదు. విభజన సమయంలో ఇచ్చిన హామీలన్ని తుంగలోనికి తొక్కారన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు ఇచ్చిన హామీలు అన్ని గాలి మూకలుగా మారాయన్నారు. కావున బడ్జెట్‌లో కేటాయింపులు జరపనందుకు నిరసనగా 10వామపక్ష పార్టీల పిలుపు మేరకు బంద్ చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ బయట నుంచి మద్దతు ఇస్తుందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం హామీలు చేయలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కృషి చేయలేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు సాధ్యం కాదని ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, కానీ ఒక్క రూపాయి హామీలు అమలుకు విడుదల చేయలేదన్నారు. బడ్జెట్ లోటు భర్తి, ఉత్తరాంధ్ర రాయలసీమకు నిధులు రైల్వేజోన్, కడప ఉక్కు పరిశ్రమ, రాజధాని నిధులు అమలు చేయలేదన్నారు. కర్ణాటక, మహారాష్ట్రానికి ఇచ్చిన నిధులు కూడా ఆంధ్రకు ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం తప్ప మరొక మార్గం లేదన్నారు. కావున రాష్ట్ర వ్యాప్త భాగంగా నర్సీపట్నంలో జరిగే బంద్‌ను అందరూ పాల్గని జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక పంపాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయుకులు ఎం.అప్పలరాజు, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, కెవి.సూర్యప్రభ, సిపిఐ రూరల్ కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

**మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**యలమంచిలి (విశాఖ జిల్లా)**
**O.S.No.143/2015**

**Between :**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చరల్ డవలప్‌మెంట్ బ్రాంచి (ADB) తుని** ...Plaintiff
**Rep by its Branch Manager**

**మరియు**

**రాయవరపు చక్రయ్య** ...Defendent

**Defendent** : రాయవరపు చక్రయ్య, S/o. రాజారావు, S. అన్నవరం, తుని మండలం, తూ॥గో॥ జిల్లా.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయివున్నారు. పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా సమన్లు పంపిన మీరు వాయిదాలకి కోర్టుకి రావడం లేదు.

కావున పై దావా **తే॥15-02-2018 ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయవలెను. లేనియెడల మీ పరోక్షమందు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

**(By order of the Court)**

**N.R.S.T.Roy**
**Advocate**
**Yellamanchili**
**Visakhapatnam (District)**
**Mobile No.9440787877**

యలమంచిలి
03-02-2018



శ్రీకాకుళం 80 అడుగుల రోడ్డులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు వేసిన పెట్రోలు బంక్ ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి, జిల్లా పరిషత్ చైర్మన్ చౌదరి ధనలక్ష్మి పాల్గొన్నారు.



కోటబొమ్మాళి నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ లో పాల్గొని, వినతులు స్వీకరించి పరిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




శ్రీకాకుళం ముఖద్వారం వద్ద స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జననాయక్ డాక్టర్ చౌదరి సత్యనారాయణ విగ్రహావిష్కరణ సభలో పాల్గొన్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, తదితరులు

# హర హర మహాదేవుని కి ఘనంగా లక్ష రుద్రాక్ష అర్చన

కాకినాడ : కాకినాడ రూరల్ రేపూరు గ్రామంలో బాల త్రిపుర సుందరీ సమేత విశ్వేశ్వర స్వామీ (స్వయంభూ)ఆలయం లో 11 రోజుల పాటు ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రమణ్య వర ప్రసాద్ ఆధ్వర్యంలో రుద్ర యాగ మహోత్సవాలు జరుగు తున్నవి. ఇందులోభాగంగా సోమవారం నాడు స్వామీ వారికి తెల్లవారు జామునుండి వివిధ రకాల జలములతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మశ్రీ రాయప్రోలు శ్రీనివాస్ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన, సూర్య నమస్కారాలు,అగ్నిప్రతిస్తాపన, రుద్రహోమములు, లక్ష రుద్రాక్ష అర్చన వేదపండితులు నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ సోమవారం స్వామీ వారికీ ప్రీతీకరమైన రోజు స్వయంభూ శివాలయము నందు అతి వైభవము గా జరుగుతున్నటువంటి రుద్ర యాగ మహోత్సవ కార్యక్రమము నందు ప్రత్యక్షంగా పాల్గొన్నటువంటి భక్తులకు స్వయంభు విశ్వేశ్వర స్వామి అనుగ్రహమువలన నక్షత్ర రీత్యా నవగ్రహము ద్వారా కలిగేటటువంటి సర్వ దోషములు తొలగి , స్వయంభూ విశ్వేశ్వర స్వామి వారి చల్లని దృష్టిచేత భక్తులు క్షేమమును,విజయము ను అఖండమైన ఆరోగ్యమును,ఐశ్వర్యమును ,ఇంకను రుణభాదలు తొలగి,వ్యాపారాభివృద్ధి,ఉన్నతమైన ఉద్యోగములు, కాలసర్ప దోషములు, శీఘ్రముగా వివాహము అనంతరం సంతాన ప్రాప్తి కలుగు అని అయన అన్నారు.ఈ రుద్రయాగ కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామీ వారి తీర్ధ ప్రసాదాలు పొందవలసినది గా కోరుకొంటూన్నాము.

# వాటర్ ట్యాంకుల పనుల పరిశీలన

కొయ్యూరు : ఏజెన్సీ 11 మండలాల్లో 100 కోట్ల నిధులతో మార్చి 31 నాటికి 279 వాటర్ ట్యాంకులు కట్టి ప్రజలకు తాగునీటి అందిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ కె.రామ్‌ప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలో బాలారం, డి.కొత్తూరు, కించెలి, కన్నంపేట, కొప్పుకొండ గ్రామాల్లో వాటర్ ట్యాంకుల ఏ విధంగా నిర్మించారో ఎలా వినియోగమౌతున్నాయని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 11 మండలాల్లో 1800 గ్రామంలో మంచినీటి బోర్లు లని గ్రామాలు గుర్తించామన్నారు. 100 కోట్ల నిధులతో చేపడుతున్న వాటర్ ట్యాంకులు మార్చి 31 కల్లా ఏజెన్సీ వ్యాప్తంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతీ ఏజెన్సీ గ్రామంలో మంచినీరు కొరత లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ వైవి.రమణ, జెఇ విశ్వతేజ పాల్గొన్నారు.

## సెల్ సంకేతాలు లేక ఇబ్బందులు

కొయ్యూరు : మండలంలోని సోమవారం సెల్ సాంకేతాలు నిలిచిపోయి వినియోగదార్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10 గంటలకు నిలిచిన సేవలు సాయంత్రం వరకు రాలేదు. సోమవారం వివిధ కార్యాలయంలో అదికారులు కూడా సెల్ సాంకేతాలు లేక తమ విధులకు ఆటంకం ఏర్పడింది. కాకరపాడు సమీపంలో పొక్లెయిన్ డిఎఫ్‌సి కేబుల్‌ని విధ్వంసం చేసినట్లు తెలిసింది.

# గౌరీపరమేశ్వరుల ఉత్సవానికి ఏర్పాట్లు

రోలుగుంట : మండల కేంద్రం ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరగనున్న శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా గ్రామంలో రోడ్డు పొడవునా సుమారు రూ.3లక్షల వ్యయంతో భారీ విద్యుత్ అలంకరణ చేశారు. ప్రత్యేకంగా దేవతామూర్తుల రూపంలో విద్యుత్ సెట్టింగ్‌లు రూపొందిస్తున్నారు. ఉత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో బాల, బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల వారు తమ వివరాలను 8074169316, 9154534645, 9618662054 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# పోరాట ప్రతిమను కీర్తించడానికే వెయ్యడుగుల జాతీయజెండా



రావులపాలెం : సోమవారం రావులపాలెం పురవీధులు జాతీయ జెండాతో కప్పుకుపోయాయి. భారత క్రికెట్ జట్టు ఆరంభం నుండి ఎదురులేని ఆదిపత్యాన్ని ప్రదర్శిస్తూ అండర్ 19 వరల్డ్ కప్‌ను నాల్గవసారి సగర్వంగా సాధించిన సందర్భముగా స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూలు విద్యార్థులు 1000 అడుగుల త్రివర్ణ పథాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూలు, లెర్నింగ్ బడ్స్ డైరెక్టర్స్ పి.వి.ఎస్. సూర్యకుమార్, పి.వి.వి.లక్ష్మి తమ ఉపాధ్యాయ, విద్యార్థి బృందంతో సంయుక్తంగా భారత క్రికెట్ అండర్ 19 ప్రప్రదమంగా న్యూజిలాండ్‌లో జరిగిన చాంపియన్ ప్రపంచ కప్ పోటీల్లో చాంపియన్లుగా నిలిచిన సందర్భముగా వెయ్యి అడుగుల త్రివర్ణ పథాకాన్ని ఆవిష్కరించి జాతీయ రహదారిపై స్కూలు విద్యార్థులు జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మొదటిగా వెదిరేశ్వరం రోడ్ నుండి బలరామరెడ్డి ఆసుపత్రి మీదుగా జాతీయరహదారిపైకి చేరుకొని కళా వెంకట్రావు జంక్షన్ మీదుగా రింగ్ రోడ్, తహశీల్దారు ఆఫీసు నుండి పోలీస్ స్టషను మీదుగా జాతీయ రహదారిపైకి చేరుకున్నారు. అనంతరం శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు, పిసిసి అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ, స్కూలు చైర్మన్ దేశెట్టి కేశవ హరి ప్రసాద్, డైరెక్టర్ పి.వి. సూర్యకుమార్‌లు పాల్గొని ఎయిర్ బెలూన్స్ గాల్లోకి వదిలి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భముగా యువతకు స్పూర్తినిచ్చే ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సూర్యకుమార్‌ను పలువురు అభినందించారు. నేటి యువత విద్యలో రాణిస్తూ మంచి భవిష్యత్‌కు బాట వేసుకుని, భారతదేశ ఔన్నత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పార్టీలు వేరైనా జాతి విషయంలో మేమందరం ఒక్కటే అన్న స్పూర్తితో ప్రపంచకప్ గెలుపొందిన అండర్ 19 క్రీడాకారుల ప్రతిభను పొడుగుతూ అభినందించారు. ఎస్పై సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్‌ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, కర్రి నాగిరెడ్డి, కొవ్వూరి జగన్నాధరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి, పానుగుపాటి శ్రీనివాస్, షేక్ అజహర్, కొండేపూడి రామకృష్ణ, దొమ్మేటి అర్జునరావు, కొవ్వూరి సుధాకరరెడ్డి, సాధనాల సత్యనారాయణ, గాడి క్రిష్టాఫర్, చిట్టూరి రమేష్, మానవ హక్కుల సంఘ సభ్యులు, స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం




రావులపాలెం : రహదారి వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఎస్పై సిహెచ్ విద్యాసాగర్ అధ్వర్యంలో స్థానిక ఆటో స్టాండు వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్గిస్తూ చైతన్య పరిచేందుకే రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఐ బొక్కా పెద్దిరాజు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీస్ రవాణా శాఖలు తమ వంతు కృషి చేస్తున్నాయని, మానవ తప్పిదం అజాగ్రత్తలవల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడిపేవారు ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంవల్ల ఎక్కువ మంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని, జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన చోదకులు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు నడుపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారి కుటుంబాలే కాకుండా అమాయకుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడ రాదని, రవాణాశాఖ ప్రమాణాలు అందరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మరీ ముఖ్యంగా నేటి యువత బైక్ రేసుల పేరుతో ప్రమాదాల భారిన పడుతున్నారని, పోలీసు యంత్రాంగం వీరిపై కఠినంగా వ్యవహరించి చట్టరీత్యా చర్యలు చేపడుతుందని, రోడ్డుపై తిరిగే ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్సు, లైసెన్సు, పొల్యూషన్, రికార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఈసమావేశంలో నందం వీర వెంకట సత్యనారాయణ, మోటారు వెహికల్ ఇనస్పెక్టరు, పోలీసు సిబ్బంది, ఆటోయూనియన్, టాక్సీ డ్రైవర్ల, ట్రక్క డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రశాంతంగా ముగిసిన విశాఖ ఉక్కు కర్మాగారా గుర్తింపు ఎన్నికలు

## - 96.54శాతం నమోదైన పోలీంగ్ శాతం - గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు - ఓటింగ్ సరళిని పర్యవేక్షించిన ప్రధాన యూనియన్ నాయకులు









గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారంలో సోమవారం జరిగిన ఉక్కు యూనియన్ ఎన్నికలు ఎటు అవాంఛనీయ సంఘటనలకు త్రోవ లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. సుమారు 11,542మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోవడంతో, సుమారు 96.54శాతం ఓటింగ్ పోలింగ్ నమోదైయ్యింది. గత నెల 19తేదీన రీజినల్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) ఎస్.కె. మిశ్రా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నాటినుంచి బరిలో దిగే కార్మిక సంఘాలు ప్రచారాన్ని ఉదృతం చేసారు. అయితే గతంలో ఎన్నడూ లేనివిధంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించడం పలువురిని ఆశ్చర్యపర్చింది. ఈ ఎన్నికలలో 12 కార్మిక సంఘాలు బరిలో నిలిచినప్పటికీ సిఐటియుసి, ఇంటక్, ఏఐటియుసి, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్, బి.ఎం.ఎస్, ఆర్.ఎస్.ఈ.యు, సివిఎస్ డబ్ల్యూలు ప్రచారాన్ని ముమ్మరంగా చేసారు. అయితే సి.ఐ.టి.యు, ఇంటక్, ఏఐటియుసిల మద్యే తీవ్రపోటీ నెలకొంది. ఎన్నికల పోలీంగ్ ఉదయం 5గం.నుంచే ప్రారంభం కావడంతో 'సి' షిప్ట్, 'ఎ' కార్మికులు అధిక శాతం ఎన్నికలలో ఓటింగ్‌ను ఉవయోగించుకోవడంతో 50శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. అనంతరం జనరల్ షిప్ట్ కార్మికులు ఓటింగ్‌ను ఉపయోగించు కున్నారు. మద్యాహ్నానికి 8,836 ఓట్లు పోల్ కావడంతో 76.87 శాతం ఓటింగ్ పోలింగ్ నమోదైయ్యింది. 'బి' షిప్ట్ కార్మికులు వచ్చిన తరువాత మందకొడిగా ఓటింగ్ నమోదు నెమ్మదిగా జరిగింది. అనారోగ్యానికి గురైన కార్మికులు కూడా ఓటింగ్‌ను వినియో గించుకోవడం విశేషం. అయితే ప్రధాన యూనియన్‌లకు సంబంధించిన నాయకులు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ, బోసుబాబు, ఎన్.రామారావు, జె.అయోధ్యరాం, వై.మస్తాప్పా, వరసాల శ్రీనివాసరావు, కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పోలీంగ్ కేంద్రాలను సందర్శించి పోలీంగ్ సరళిని పర్యవేక్షించారు. రీజనల్ లేబర్ కమీషనర్ మిశ్రా, స్టీల్ ప్లాంట్ జి.ఎం.(హెచ్.ఆర్) జె.రామకృష్ణ, డి.జి.ఎం. (హెచ్‌ఆర్) కె.సంజీవరావు పోలీంగ్ ఏర్పాట్లును పర్యవేక్షించారు. డి.సి.పి-2 రవికుమార్ ఆధ్వర్యంలో సౌత్ సబ్ డివిజన్ ఏసీపి జె.రామ్మోహన్‌రావు పర్యవేక్షణలో స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఎన్నికలకు భద్రత చర్యలు, బందోబస్తును నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు చేపట్టారు.

తుది ఫలితాలు అర్ధరాత్రికి వెలువడే అవకాశం ఉంది.





# ఘనంగా జనబాంధవుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలు






విశాఖపట్నం: వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా అనేక తూర్పు నియోజక వార్డులలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉదయం 6 గంటల నుండి శివాజీపాలెం ఇంటివద్ద పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుటకు జనాలు తండోప తండాలుగా వచ్చారు. వంశీకృష్ణను ఫాస్టర్స్, పూజారిలు, ముస్లిం పెద్దలు ఆశీర్వదించారు. వివిధ వార్డులలో కార్యకర్తలు, నాయకులు వచ్చారు. శివాజీపాలెం ఇంటివద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు.

అనేకమంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చారు. 3వవార్డుకు చెందిన 'అనంపల్లి ఈశ్వరరావు' 45 కేజీల కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆటోవారికి దుస్తులు (యూనిఫాం) పంపిణీ చేశారు. 10వవార్డులో బ్లడ్‌బ్యాంక్, 7వవార్డులో డఫ్ & డమ్ స్కూల్‌లో భోజనం, శాంతి ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.

వివిధ వార్డులలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మళ్ళ విజయప్రసాద్, తిప్పల నాగిరెడ్డి, కోలా గురువులు, ఉషాకిరణ్, గరికన గౌరి, కంపా హనోక్, జాన్‌వెస్లి, బర్కత్ ఆలీ, స్టూడెంట్ ప్రెసిడెంట్ తిప్పల వంశీ, కొయ్య ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మొల్లి అప్పారావు, నడింపల్లి కృష్ణంరాజు, పేర్ల విజయచంద్ర, మూర్తి యాదవ్, వెంకట నారాయణ, ఫరూకీ, ఆజమ్ ఆలీ, పీలా వెంకటలక్ష్మి, ధూళి రఘు, విక్టర్ దుర్గ, బుజ్జి, మొగ్గ కనకరాజు, గొలగాని శ్రీనివాసరావు, రామ్మోహన్, ఎల్లాజీ, గిరి, గణేష్‌రెడ్డి, సురేష్, రవి, నీలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శుభగృహ స్వీట్స్ & బేకరీ హెూం ఫుడ్స్ సంస్థ అధినేత ఉప్పాడ సూర్యారెడ్డి ప్రత్యేకంగా తయారు చేసిన 10 కేజీల కేక్‌ను వంశీకృష్ణకు బహుకరించారు. డి. రమణారెడ్డి, త్రినాధ రెడ్డి, బాషా, వాసు తదితరులు పాల్గొన్నారు.













## అవసరమైతే వ్యక్తిగత సమాచారమైనా అందించాలి

సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి

నర్సీపట్నం : ప్రజాప్రయోజనాలుంటే అధికార యంత్రాంగం వ్యక్తిగత సమచారాన్ని దరఖాస్తుదారులకు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగానికి వ్యక్తిగత గోప్యత వర్తించదన్నారు. ప్రభుత్వ విధులతో సంబంధం లేని వ్యక్తిగత విషయాలు జోలికి ఎవరూ వెళ్లకూడదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యక్తిగత పనులుగా మార్చుకోరాదని, రికార్డులు లేవంటే కుదరదని అందుకు బాధ్యులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అందుకు కారణాలు కూడా వెల్లడించాలన్నారు. రికార్డు లు తనిఖీ కోసం దరఖాస్తుదారులను అనుమతించాలని యధాతథ సమాచారం మాత్రమే పౌరసమాచార అధికారులు ఇవ్వాలని కోరారు. ఆర్‌టిఐ చట్టం 6(1) ప్రకారం దరఖాస్తు చేసిన వారికి ఖచ్చితంగా 30 రోజులలోపు సమాచారం ఇవ్వవలసినదేనన్నారు.





# ఏసిబికు చిక్కిన నీటిపారుదల శాఖ జె.ఈ. ప్రకాష్

చోడవరం : చోడవరం నీటిపారుదల శాఖ పరిధిలోని వడ్డాది సెక్షన్ జూనియరు ఇంజనీర్ ఆకుల ప్రకాష్ కె.జె.పురంకు చెందిన ఆళ్ల సంతోష్ కుమార్ అనే రైతు నుండి రూ.50,000లు లంచం తీసుకుంటుండగా సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకున్నారు. ఏసిబి డీఎస్పీ రామక్రిష్ణ ప్రసాదు సోమవారం సాయింత్రం అందజేసిన వివరాలు ఇలా ఉన్నాయి.

మాడుగుల మండలం కె.జె.పురం గ్రామంలోని శ్రీరాంసాగర్, రంగారావుసాగర్, సీతారాంసాగర్ చెర్వుల్లో నీరు-చెట్టు కార్యక్రమం క్రింద 2016లో చెర్వు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనులు జరిపించిన కె.జె.పురానికి చెందిన ఆళ్ల సంతోష్ కుమార్‌కు చెర్వు పనుల బిల్లుల్లో సగం బిల్లులు చెల్లించారు. మిగిలిన బిల్లులు చెల్లించేందుకు రూ.50,000లు ఇవ్వాల్సిందిగా వడ్డాది సెక్షన్ జె.ఈ. ప్రకాష్ డిమాండ్ చేసారన్నారు. నావద్ద అంత సొమ్ము లేదని, రూ.20,000లు ఇస్తానంటూ బ్రతిమాలినప్పటికి, జె.ఈ. వినకపోవటంతో బాధితుడు సంతోష్ ఏసిబి అధికారులను ఆశ్రయించాడన్నారు. దీనిపై ఏసిబి అధికారుల సూచనల ప్రకారం జె.ఈ. డిమాండ్ చేసిన రూ.50,000లు ఇచ్చేందుకు సంతోష్ సుముఖత తెలియజేసాడన్నారు. ఈ నేపథ్యంలో జె.ఈ. ప్రకాష్‌కు ప్రైవేటు అసిస్టెంటుగా పనిచేస్తున్న ప్రసాదు ద్వారా బాధితుడి నుండి డబ్బులు తీసుకుంటుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. దీనిపై ప్రసాదును విచారించగా జె.ఈ.ప్రకాష్ తీసుకోమని ఆదేశించగా తాను తీసుకున్నానని ప్రసాదు ఏసిబి అధికారులకు తెలియజేయడంతో జె.ఈ.ను, ప్రసాదును అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరివురిపై కేసులు నమోదు చేసి రిమాండుకు తరలించనున్నట్లు ఏసిబి డీఎస్పీ రామక్రిష్ణ ప్రసాదు తెలియజేసారు. ఈ దాడుల్లో డీఎస్పీ వెంట ఎస్సైలు గణేష్, రమేష్. మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సంగీత కళాశాల సంగతులు

# సామవేద సారము

నూరు వసంతాల హేల..



*అక్కడ వాణీ వీణా నాదాలు.. సప్తస్వరాల కోకిల గానాలు... మృదంగ తరంగరావాలు... అభినయ అనువాదాలు నిత్యం నాదవినోదాలతో కళకళలాడుతుంది. ఆ ప్రాంతాలకు వెళ్లగానే త్యాగరాజ కీర్తననో.. ముత్తుస్వామి దీక్షుతుల రాగాన్నో... అన్నమయ్య పదాలతో గుండెగొంతుకలతో ఆలపిస్తూ ఆరాధనాపూర్వకంగా ఆహ్వానం పలుకుతున్నారనిపిస్తుంది. వందేళ్లలో ఎందరో మహానుభావులు.. దేశదేశాల్లో.. నాలుగుదిక్కులా తమ అమృతగానాన్ని పంచి మన జాతి ఔన్నత్యాన్ని చాటారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సంగీత కళాశాల కావటంతో అక్కడ నేర్చుకోవాలన్న తలంపుతో.. తపనతో పూటకూళ్లమ్మ ఇళ్లల్లో నాలుగు మెతుకులు కెలికి పరుగున కళాశాలకొచ్చి ఆ తన్మయత్వంలో మునిగిపోయేవారు. వారాల అబ్బాయిగా సంగీతాన్ని అభ్యసించటానికి అక్కడ సిగ్గుపడక్కర్లేదు. అదో అనుభవం జ్ఞాపకంగా తలిచేవారు. మొట్టమొదటి అధ్యక్షులుగా బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు గాత్రానికి ముగ్ధులై ఎందరో కళాశాల బయటనుంచే చాలా పాఠాలు నేర్చుకున్నారు. 1919లో ఏర్పాటైన సంగీత కళాశాల ఎందరికో స్ఫూర్తి నిచ్చింది.*

అక్కడ మొదలైంది ఈ ప్రస్థావన. ఎందరో తమ జీవితాలను సంగీతానికి ధారపోసి నిత్యం ఆ సాధనలో, ఆరాధనలో తనమునకలైయ్యారు. తెలుగుపాటకు స్వరాభిషేకం చేసిన ఘంటశాల వేంకటేశ్వరరావు, గానకోకిల పి.సుశీల, సాలూరు రాజేశ్వరరావు, వాసూరావు, కోటి ప్రముఖులు ఎందరో ఉన్నారు.

విజయరామగాన కళాశాలగా ప్రారంభమై నేడు మహారాజా ప్రభుత్వ కళాశాలగా నామకరణం చేయక ముందునుంచి మహారాజుల కళాపోషణ ఎనలేనిది. ఎందరికో సంగీత లక్ష్మి కరుణించాలని వసతి ఏర్పాటు కూడా చేశారు. ప్రధాన హాలు నిర్మాణం పనులు ఇప్పుడు 50 లక్షలతో చేపడుతున్నారు. అప్పట్లో 30 మంది విద్యార్థులు ఇప్పుడు 400 మందిగా పెరిగారు. వీణ, వాయులీనం, మృదంగం, నాదస్వరం, డోలు, ఇలా అన్ని కళారూపాలకు స(పె)న్నిధిగా మారింది. విజయరామగజపతి ఆస్థానంలోచాగంటి జోగారావు కార్యదర్శిగా పనిచేసేవారు. వారి కుమారుడు అంధుడు. వారి గూర్చి మదనపడుతున్న జోగారావును ఓదారుస్తూ తన కుమారుడైన రంగబాబు జ్యోతిషం చెప్పించగా వారికి సంగీతంలో రాణింపు వస్తుందని తెలపటం ఆ మాటతో విజయరామగజపతిరాజు ఈ కళాశాలను ఏర్పాటు చేయటం వెనుక యాధృచ్ఛికత లేదు. ఏదో అనుబంధం సరస్వతీ దేవికి.. విజయనగరానికి సాన్నిహిత్యాన్ని తెలిపింది. తదుపరి వచ్చిన వాయులీనం విద్వాంసులు పద్మశ్రీ ద్వారం వేంకటస్వామి నాయుడు హయాంలో కళాశాల ఖ్యాతి దశదిశలా వ్యాప్తి చెందింది. తరువాత ద్వారం నర్సింగరావు, ద్వారం భావనారాయణ, నేదునూరి కృష్ణమూర్తి, శ్రీరంగం గోపాలరత్నం, ద్వారం దుర్గాప్రసాదరావు, పి.వి.ఎస్.శేషయ్యశాస్త్రి, నేదుబురిడి అనురాధా పరశురాం. ఎవరు ఆ పదవీ బాధ్యతలు చేపట్టినా వారి అంతరంగం ఎప్పుడూ కళాశాల అభివృద్ధిపైనే తిరుగుతుండేది. కాలం మారవచ్చు.. కానీ, ఎన్ని పశ్చాత్య పోకడలు ఎదురొచ్చినా సంగీతానికి కుల, భాష, మతం, హద్దులు లేవని రుజువు చేసి అంతర్జాతీయ ఖ్యాతినితెచ్చి పెట్టిన ఘనత విజయ(విద్యల)నగరం కళాకారులదే!.. వారి అంకితభావం.. కృషి, పట్టుదల సాటిలేనిది.. అందుకే చరిత్రపుటల్లో ఒక ప్రత్యేకస్థానాన్ని చోటుచేసుకుంది.

-- విజయనగరం ప్రత్యేక ప్రతినిధి





# టీమిండియా సారథికి మరో నజరానా

ముంబయి: ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు ఆటగాళ్లకు నజరానాలు భారీగానే అందుతున్నాయి. శనివారం జరిగిన ఫైనల్లో భారత్.. ఆసీస్‌పై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే బీసీసీఐ జట్టులోని ఒక్కో ఆటగాడికి రూ.30లక్షలు అందజేస్తున్నట్లు ప్రకటించింది. తాజాగా అండర్-19 జట్టుకు నాయకత్వం వహించిన పృథ్వీ షాకు ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎమ్‌సీఎ) రూ.25 లక్షల ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఎమ్‌సీఎ అధ్యక్షుడు ఆశిష్ ట్విటర్ ద్వారా వెల్లడించారు. పృథ్వీ షా ముంబయికి చెందిన వాడే. ఈ ఏడాది ఐపీఎల్ ఆటగాళ్ల వేలంలో పృథ్వీ షాను రూ.1.2కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

## గీతం ఐఇఇఇ విద్యార్థి విభాగం సామాజిక సేవ

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్‌విపి కాలనీలోని లెబన్స్ లైఫ్ సంస్థలో ప్రత్యేక కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు.

అనాధ బాలలతో రోజంతా గడిపి వివిధ ఆట, పాటలతో వారిలో ఉత్సాహాన్ని నింపారు. మానసిక వికలాం గుడైన బాలలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చడంతో పాటు క్రీడా సామాగ్రిని, వంట పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం కౌన్సిలర్ కె.ఎమ్.చిట్టి, విద్యార్థి కో-ఆర్డినేటర్‌లు డాక్టర్ టి.గౌరి, వి.శ్రీనివాస్, డి.సందీప్ వర శంకర, డి.రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. ప్రాంగణంలో సోమవారం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సి.జి.ఆర్.ఎఫ్) నూతన కోర్టు హాల్‌ను లాంఛనంగా ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ జస్టిస్ జి.భవానిప్రసాద్. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై. దొర, సి.జి.ఆర్.ఎఫ్. ఛైర్ పర్సన్ దుంపల ధర్మారావు, ఎ.పి.ఇ.ఆర్.సి. సభ్యులు పి.రామ్ మోహన్, డా.పి.రఘు, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. డైరెక్టర్లు బి.శేషుకుమార్, టి.వి.ఎస్.చంద్రశేఖర్, సి.జి.ఆర్.ఎఫ్. సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సింహాద్రి అప్పన్న అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేయాలి

## స్వామీజీకి శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య సభ్యుల వినతి



విశాఖపట్నం: ఉత్తరాంధ్రలో నిర్మించతలపెట్టిన అంతర్జాతీయ విమానాశ్రయానికి శ్రీ సింహాద్రి అప్పన్న అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేయాలని కోరుతూ విశాఖ వచ్చిన గణపతి సచ్చిదానంద స్వామిని కలిసిన శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య, మాధవధార సభ్యులు ఒక వినతిపత్రం సమర్పించారు. భారత దేశ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, అవధూత, దత్త పీఠాధిపతి పరమపూజ్య, అభినవ శుక మహర్షి గణపతి సచ్చినాంద స్వామిని కలిసి చింతామణి గణపతి దత్త క్షేత్రము, లంకెలపాలెం, విశాఖపట్నంనందు స్వామి వారిని కలిసిన ప్రచార కమిటీ సభ్యులు ఒక కరదీపికను స్వామికి అందజేశారు.

కరదీపికను పరిశీ లించిన మహా స్వామి మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమానికి భగ వంతుని ఆశీర్వచనం ఎల్లప్పుడూ ఉంటుందని ఆశీర్వ దిస్తూ, ఈ విషయాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రముఖులకు, భారతదేశ ఆధ్యాత్మికవేత్తలకు తెలియ పరుస్తానని తెలియ జేశారు. శ్రీ సింహాద్రి అప్పన్న పేరును విమానాశ్రయానికి పెట్టినట్లయితే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య సభ్యులయిన సనపల నారాయణ స్వామి, జి.వి. రమణ, పొన్నాడ రాంబాబు, ఎన్. రవీంద్ర కుమార్, కమిటీ సభ్యులైన పేడాడ సత్యనారాయణ, చౌదరి కల్యాణ్ కుమార్, ఎస్. ధనుంజయస్వామి, ఎస్. రామన్న, ఎస్. రమేష్ కుమార్, ఎస్‌విఎస్‌ఎన్ మూర్తి, ఎస్. రవికుమార్ స్వామి, ఎస్. భానుప్రకాష్, పంచదార్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్‌విఎల్ నరసింహం తదితర కమిటీ సభ్యులు ఇందులో పాల్గొన్నారు.

# కేన్సర్‌పై అవగాహనకు గీతం వైద్యుల వాకథాన్

## కేన్సర్‌పై వివిధ అవగాహనా నినాదాలతో ప్ల కార్డుల ప్రదర్శన




విశాఖపట్నం: ప్రపంచ కేన్సర్ దినోత్సవ సందర్భంగా గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక బీచ్‌రోడ్డులో 'వాక్‌థాన్' నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధరప్రసాద్ తెలిపారు.

పొగాకు వాడకం వల్ల నోటి కేన్సర్ వస్తుందని తెలిపే బ్యానర్‌లతో పాటు కేన్సర్‌పై వివిధ అవగాహనా నినాదాలతో ప్ల కార్డులను విద్యార్థులు ప్రదర్శించారు. స్థానిక కాళిమాత దేవాలయం నుంచి పార్క్ హోటల్ వరకు నిర్వహించిన అవగాహనా ర్యాలీలో మహాత్మాగాంధీ వైద్యాలయం అధిపతి డాక్టర్ వి.మురళీకృష్ణ, గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ప్రభాకరరావు, డాక్టర్ నవీన్‌కుమార్ బర్తమాన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వి.వి.సత్యభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్‌నాథ్‌తో ముగిసిన తెదేపా ఎంపీల భేటీ

దిల్లీ: కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెదేపా ఎంపీల భేటీ ముగిసింది.

విభజన చట్టంలో పేర్కొని అమలు చేయని అంశాలు, బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులపై ఎంపీలు ప్రధానంగా రాజ్‌నాథ్‌తో చర్చించారు. తెలుగు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాని అంశాలపైనా వారు మాట్లాడారు. త్వరలో ప్రధానితో తెలుగుదేశం పార్టీ ఎంపీలు లేదా ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే భేటీలో తాను కూడా పాల్గొంటానని రాజ్‌నాథ్ చెప్పారు. కేంద్రమంత్రి సుజనాచౌదరి నేతృత్వంలో కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు, ఎంపీలు రామ్మోహన్ నాయుడు, తోట నరసింహం, నిమ్మల కిష్టప్పతో కూడిన బృందం రాజ్‌నాథ్‌ను కలిసింది.

# రెండు వన్డేలను భారత్ గెలిస్తేనే.. అగ్రస్థానంలో నిలబడుతుంది

సెంచూరియన్: ఆతిథ్య దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఆరు వన్డేల సిరీస్‌లో వరుసగా రెండు వన్డేలు గెలిచి 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత్.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానానికి చేరుకుంది. ప్రస్తుతం భారత్ 121 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 115 పాయింట్లతో దక్షిణాఫ్రికా రెండో స్థానానికి పరిమితమైంది. అయితే, తాజా ర్యాంకును కాపాడుకోవాలంటే భారత్ సిరీస్‌ను గెలవాల్సిందే. 4-2తో సిరీస్ గెలిస్తేనే భారత ర్యాంకింగ్ పదిలంగా ఉంటుంది. లేదంటే తిరిగి సఫారీలు అగ్రస్థానాన్ని అందుకుంటారు. భారత్ రెండో స్థానానికి పడిపోతుంది. ప్రస్తుతం భారత్ టెస్టుల్లోనూ అగ్రస్థానంలో కొనసాగుతోంది. దక్షిణాఫ్రికా రెండో స్థానంలో ఉంది.







*లెఫ్ట్‌నెంట్ కమాండర్ వర్తికా జోషి సారథ్యంలో పూర్తి మహిళా బృందంతో సముద్రయానం చేస్తున్న ఇండియన్ నేవల్ సెయిలింగ్ వెస్సెల్ తరిణి ఫాక్స్ ల్యాండ్స్‌లోని పోర్ట్ స్టాన్లీ నుంచి సౌత్ ఆఫ్రికాలోట కేప్‌టౌన్‌కు ప్రయాణం సాగించింది. ఈ బృందం సందర్శన గూర్చి ఫాక్స్ ల్యాండ్స్ పత్రికలు మరియు సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచురించారు.*




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను సంపాదకీయం

## చేయిచేయి కలిపి..

ఇటీవలి సమావేశంలో సోనియా ప్రసంగిస్తూ- రాష్ట్రాలలో తమ మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా చేతులు కలుపాలని పిలుపునిచ్చారు. ఇదేకనుక కాంగ్రెస్ ఉద్దేశమైతే, ప్రాంతీయ పార్టీలతో స్నేహం కోసం చాలా దిగి రావలసి ఉంటుంది. రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో తలపడేముందు, తాము కేంద్రంలో కలిసి పనిచేయవలసి ఉంటుందని గ్రహించాలె. ప్రాంతీయ పార్టీలలో బలమైన పునాది కలిగిన నాయకులు ఉంటారు కనుక, ఈ కూటమి వల్ల రాజకీయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలను సమన్వయం చేసే బాధ్యత చేపట్టినప్పటికీ, తాము నాయకత్వ స్థానాన్ని కోరకుండా, ప్రాంతీయ పార్టీల నాయకత్వంలో సర్దుకు పోవడానికి సిద్ధపడాలె. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీయేతర ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన రెండు ప్రతిపక్ష సమావేశాలు ఇందుకు సూచన. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో మోదీ ప్రభంజనం వీయక పోవచ్చు. బీజేపీ బలహీనపడే సూచనలు కనిపిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రతిపక్షాలకు నాయకత్వం వహిం చే స్థితిలో లేదు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటికీ, ఆయన నాయకత్వానికి ప్రతిపక్ష శిబిరంలో ఆమోదం లభించడం లేదు. బీజేపీయేతర కూటమిలో నెలకొన్న నాయకత్వ శూన్యత కాంగ్రెసేతర పక్షాల నేతలకు ఆశ పుట్టిస్తున్నది. జాతీయ స్థాయిలో, రాష్ట్రాలలో పరిణామాలను గమనిస్తున్న మహారాష్ట్ర కురువృద్ధుడు, ఎన్‌సీపీ నేత శరద్ పవార్ గత నెల 29 వ తేదీన ప్రతిపక్ష నేతలను తేనీటి విందుకు ఆహ్వానించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఖంగు తిన్నది. యూపీఏకు ఇప్పటికీ సోనియా గాంధీయే అధ్యక్షురాలని ఈ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ ప్రతినిధులు పవార్‌కు గుర్తుచేశారు. తాము ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రతిపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామంటూ ఆయనను ఆహ్వానించారు. సోనియా అధ్యక్షతన జరిగిన సమావేశం పదిహేడు పార్టీల ప్రతినిధులతో మరింత విస్తృతంగా కనిపించినప్పటికీ రాహుల్ నాయకత్వానికి ఆమోదం లభించడం కష్టమని అక్కడి పరిస్థితిని బట్టి తెలిసిపోయింది. పవార్ విందుకు తృణమూల్ కాంగ్రెస్, బీఎస్పీ, ఎస్పీ నాయకులు హాజరు కాలేదు. కానీ కాంగ్రెస్‌తో పాటు వామపక్ష నాయకులు వచ్చారు. నేషనల్ కాంగ్రెస్ నేత ఫరూక్ అబ్దుల్లా కూడా ఈ సమావేశంలో ఉన్నారు. ఈ విందుకు ఎందరు హాజరైనప్పటికీ, రాజకీయ వర్గాలలో పవార్‌కు విస్తృత సంబంధాలు ఉన్నాయనేది తెలిసిందే. ప్రతిపక్షాలకు తాను కేంద్ర బిందువు గా ఉంటాననే సంకేతాలను కాంగ్రెస్‌కు పంపించాలనే పవార్ లక్ష్యం నెరవేరింది. సోనియా ఏర్పాటు చేసిన సమావేశానికి బీఎస్పీ ప్రతినిధులు రాలేదు. సోనియాతో ఎంతో సాన్నిహిత్యం ఉన్న మమతాబెనర్జీ తమ ప్రతినిధులను పంపారే తప్ప స్వయంగా హాజరు కాలేదు. కొంతకాలంగా మమతా బెనర్జీ తానే ప్రతిపక్షాలకు తగిన నాయకురాలిగా భావిస్తున్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీ ర్యాలీలో ముందున్నారు. రాహు ల్‌గాంధీ తడబడుతున్న కాలంలోనే, మమతా బెనర్జీ మోదీ ప్రభుత్వ నిర్ణయాలను దుయ్యబట్టారు. తృణమూల్ దేశ నిర్మాణంపై దృష్టి పెడుతుందని ఇటీవల పార్టీ సమావేశంలో అన్నారు. రాహుల్ గాంధీ గురించి అడిగినప్పుడు ఆయన యువకుడ నీ, ఇంకా అనుభవం రాలేదని వ్యాఖ్యానించారు. బీజేపీ తిరుగుబాటు నేత యశ్వంత్ సిన్హా ఏర్పాటు చేసిన రాష్ట్ర మంచ్ సమావేశానికి ప్రతినిధులను పంపిన తృణమూల్ కాంగ్రెస్ పవార్ ఆహ్వానాన్ని పట్టించుకోలేదు. పవార్ నాయకత్వాన్ని అంగీకరించడానికి మమతా బెనర్జీ సిద్ధంగా లేరు. పవార్, మమతా బెనర్జీ మాత్రమే కాదు, చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలం తో ఉన్నారు. బీజేపీయేతర పార్టీలు ఒకే వేదికపైకి వస్తే, సమిష్టి నాయకత్వం ఏర్పడే సూచనలున్నాయి. ఏకాభిప్రాయంతో వీరిలో ఎవరో ఒకరు నాయకులు కావచ్చు. పెద్ద పార్టీల నాయకులనే ఢిల్లీ పీఠం వరించాలని ఏమీ లేదు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచినప్పటి కీ మోదీ జనాకర్షణ సన్నగిల్లినదని తెలిసిపోయింది. ఇటీవల రాజస్థాన్ ఉపఎన్నికలలో కూడా బీజేపీ ఎదురు దెబ్బలు తిన్నది. బీజేపీ బలహీనపడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభించదు. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు.




ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అధికార యంత్రాంగం పని చేయాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ శాఖ బయోమెట్రిక్ విధానంలోకి రావాలన్నారు. మార్చి 31లోగా రాష్ట్రం ఓడీఎఫ్‌గా మారాలని ఆదేశించారు. ఆర్థికపరమైన వినతులను పరిష్కరించాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు టాలెంట్ టెస్ట్

కొయ్యూరుః విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికే టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మెంబరు పి.జీవన్‌కృష్ణ తెలిపారు. సిఎహెచ్ కొయ్యూరు, పెదమాకవరం, రావణాపల్లి, నడింపాలెం, వైఎన్.పాకల్లోని పాఠశాలల్లో ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. ఆయా పాఠశాలల్లో 261 మంది 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్ష రాశారన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.చందు, ఎస్‌పి.పడాల్‌తో పాటు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అశోక్, శివ, బంగారాజు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

రావికమతం : మరుపాకలోని ఏపి మోడల్ స్కూల్‌లో 2018-19 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 15వతేదీ లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణవేణి చెప్పార. మరుపాక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో 80 సీట్లు భర్తీ చేస్తామన్నారు.

ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 8న జరుగుతుందన్నారు. రావికమతంతో పాటు బుచ్చెయ్యపేట, రోలుగుంట మండలాలకు చెందిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు.

## కేన్సర్‌పై అవగాహన ముఖ్యం

నాతవరం : ఆదివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలోని ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగాఅవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మారుతున్న కాలానుగుణంగా ఆహారపదార్థాలు తీసుకోవాలన్నారు. రోడ్లపై లభించే తినుబండారాల జోలికి వెళ్లిన వారికి రోగాలు త్వరగా ప్రబలుతాయన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కేన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా ఉండాలంటే వాటిపై అవగాహన ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.గణపతి, వామనమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.లక్ష్మణమూర్తి, రాష్ట్ర మహిళా ప్రధాన కన్వీనర్ లక్ష్మి, బేసిక్‌హెల్త్ నర్సీపట్నం అడ్వసర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, నాతవరం కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

## 6 నుంచి భూరికార్డుల స్వచ్ఛీకరణ సర్వే

రోలుగుంట : మండల కేంద్రం రోలుగుంటతో పాటు ఎంకె.పట్నం, చింతలపూడి, రత్నంపేట, గ్రామాల్లో రికార్డుల స్వచ్ఛీకరణ సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పి.అప్పలనాయుడు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొదటి విడత 8 గ్రామాల్లో శతవాతం సర్వే పూర్తయిందన్నారు. ఇప్పుడు మరలా స్వచ్ఛీకరణ కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

## కావేరి జలాలపై రజనీ, కమల్ స్పందించాలి: విశాల్



చెన్నై: కావేరి జలాలపై నటులు రజనీకాంత్, కమల్‌హాసన్‌లు స్పందించాలని నటుడు విశాల్ కోరారు. దిండుగల్‌లో ఆయన ఆదివారం సాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ, డెల్టా రైతులు కావేరి జలాలపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారన్నారు. ప్రస్తు తం తీవ్రమైన ఈ సమస్యపై రజనీ కాంత్, కమల్‌హాసన్‌లు స్పందించాల్సిన అవసరం ఉందని కోరారు.

# కవి సమయం

## సత్వ గుణం

త్రిగుణాల కలయికే ఈ ప్రపంచం
రజో, తమ గుణములు వివేకాన్ని
హరించి
అసురీ లక్షణములను వృద్ధి చేయును
సత్వ గుణం గల్గిన మానవుడు దేవునికి
ప్రీతికరం
ఉత్తముల సాంగత్యం, సద్గ్రంథ పఠనం,
భగవత్ ధ్యానం, నామ సంకీర్తన, పూజ,
జపం
ఇత్యాది మార్గములెన్నో శాస్త్రములో
మనకు లభ్యం
తీవ్రమైన తపనతో, సాధనతో
రజ, తమో గుణములను
తగ్గించుకుంటూ
భగవత్స్వరూపమైన సత్వ గుణమును
పెంపొందించుకుంటూ సన్మార్గ
వర్తనుడై
చరించడం ఎంతో శ్రేయస్కరం

కవిత రచన :
సి . ప్రతాప్
జి ఎఫ్ -2, శుభ రెసిడెన్సీ
రైల్వే న్యూకోలనీ
విశాఖపట్నం - 530 016
ఆంధ్ర ప్రదేశ్

# పంచాంగం

మాసం : మాఘ; తిథి: షష్టి మ.12.15; చిత్త మ.3.02; రా.వ.8.51ల 10.30

మంగళవారం 06-02-2018

**మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖు లతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

**మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

**కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవ ులు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.


**ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

**కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చుకుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

**మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.

# సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుంటాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియ జేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథా లుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి. సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వివేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

# సంకీర్తన

